# సూర్య

దినపత్రిక

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 18 | నవంబర్ | 2024 | పేజీలు : 18


## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న హీరో విశ్వక్ సేన్

హనుమకొండ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి దేవాలయాన్ని ఆదివారం హీరో విశ్వక్ సేన్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.







### ప్రజా పాలన విజయోత్సవ సభ ఏర్పాట్లను

# త్వరగా పూర్తి చేయాలి

మంత్రులు కొండా సురేఖ, సీతక్క

హనుమకొండ, నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: ప్రజాపాలన విజయోత్సవ సభ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రులు కొండా సురేఖ సీతక్కలు అన్నారు.ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే విజయోత్సవ సభ ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తో కలిసి మంత్రి కొండా సురేఖ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తి కావస్తున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతంగా మిగతా 2లో..

# ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

### పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్లు

### ఒక్క నిమిషం ఆలస్యం అయిన అనుమతించని అధికారులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 17, గ్రూప్ -3 పరీక్ష మొదటి రోజు ఆదివారం ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను కలెక్టర్లు సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్లు తనిఖీ చేశారు.ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. అదేవిధంగా ఏర్పాట్ల పై మౌలిక వసతుల కల్పనలను కలెక్టర్లు మిగతా 2లో..









## మామునూర్ ఎయిర్ పోర్ట్ కు గ్రీన్ సిగ్నల్

205 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీఓ జారీ

19న పనులు ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో ముందడుగు



2 లో




# ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

మొదటి పేజీ తరువాయి..

అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. మొదటి రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ లను ఏర్పాటు చేశారు. అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పరీక్ష కేంద్రాలకు అనుమతించారు. ఒక నిమిషం అలస్యం అయిన వారికి అనుమతించలేదు. తొలి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్ష జరగగా సోమవారం రెండో రోజు ఒక సేషన్ పరీక్ష జరగనుంది.

# మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు గ్రీన్ సిగ్నల్



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 17, వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో ముందడుగు పడింది. ఎయిర్ పోర్ట్ విస్తరణ కు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కు 205 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్ల తో కూడిన డిపిఆర్ ను సిద్ధం చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటికి లేఖ రాసింది. కాగా ఆర్ అండ్ బి శాఖ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అడ్డంకి గా ఉన్న 150 కిలో మీటర్ల ఒప్పందాన్ని జిఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్ పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి ఉండగా, 253 ఎకరాల భూమినిలో కొంత రన్ వే విస్తరణ , టెర్మినల్ బిల్డింగ్ , ఏటిసి , నెవిగేషనల్ ఇన్ స్ట్రూమెంట్ ఇన్ స్టలేషన్ విభాగాల కోసం నిర్మాణాలు చేపడుతున్నాయి. అయితే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవ తో మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో ముందడుగు పడింది. సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 19న వరంగల్ లో పర్యటించనుండగా ఇందులో భాగంగానే మామునూరు విమానాశ్రయ పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిం చనున్నట్లు సమాచారం.

# ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కి హాజరైన మాజీ ఎమ్మెల్యే గండ్ర



రేగొండ, నవంబర్17(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని భాగిర్తిపేట, దుంపిల్లపల్లి గ్రామంలో రేణుకా ఎల్లమ్మ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి స్థానిక భారాస నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్రను ఆలయ కమిటీ శాలువా తో సత్కరిం చారు. ఈ సంధర్బంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా వుంటాయని, అందరం సుఖఃసంతోషాలతో జీవించాలని తల్లిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, కొల్గూరి రాజేశ్వరరావు, ఎండి రహీమ్,బొక్క భాస్కర్, భారాస నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవ సభ ఏర్పాట్లను

# త్వరగా పూర్తి చేయాలి



మొదటి పేజీ తరువాయి..

నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసే ఇందిరా మహిళా శక్తి గ్రూపులు ఏర్పాటు చేసే స్టాల్స్ ను త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో తమ ప్రజా ప్రభుత్వం ఐదు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు.

విజయోత్సవ సభ ఏర్పాట్లను సోమవారం నాటికి పూర్తి చేయాలన్నారు. సభా ఏర్పాట్ల విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. విజయోత్సవ సభ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సభా ప్రాంగణం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు సురేఖ, సీతక్క అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా గ్రూప్ 3 పరీక్షలు పశాంతం

**3707 మందికి గాను**

**2020 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు**

**1687 మంది గైర్హాజరు**

**పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 17 మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా గ్రూప్-త్రీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, సంఘ మిత్ర కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు.టిజిపిఎస్సి నిబంధనలు ప్రకారం పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న ఆదేశాలను కలెక్టర్ అనుసరించారు. తన సెల్ ఫోన్ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు, పర్యవేక్షణ, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు 17 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష. పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 3 సబ్జెక్ట్ ల్లో పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే 18వ తేదీన ఉదయం ఒకపరీక్ష ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 17 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 3707 మంది అభ్యర్థులకు గాను 2020 మంది పరీక్షకు హాజరు కాగా 1687 మంది గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ శ్రీనివాసులు పరీక్షా కేంద్రాల సి.ఎస్ లు పాల్గొన్నారు.





# సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలం

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్

భూపాలపల్లి రూరల్ నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అన్నారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రేనుకుంట్ల ప్రవీణ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న ఇప్పటికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికల సమయంలో విద్యా రంగానికి బడ్జెట్ లో 15% నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం 7 శాతమే కేటాయించడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు




చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ పోతుల పవన్, లక్ష్మణ్, చల్లూరి రక్షిత, రాజుల శివ, రేణిగుంట్ల రాజు, నవీన్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెగా టెక్స్ టైల్ పార్క్ లో ట్రేడ్ యూనియన్ ఏర్పాటు

### అధ్యక్షులుగా మాలోత్ రాజశేఖర్

### ఉపాధ్యక్షులుగా తాటి శివకుమార్





గీసుగొండ నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో పనిచేస్తున్న ఉద్యోగులు,ఇటీవల మెగా టెక్స్ టైల్ పార్కు నుండి తొలగింపబడిన ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కారం కోసం నూతన ట్రేడ్ యూనియన్ వ్యవస్థను స్థాపించినట్లు ప్రెసిడెంట్ మాలోతు రాజశేఖర్ తెలిపారు.ఇదే విషయమై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని కలిసి తమ సమస్యలు పై వివరిస్తామని అన్నారు.నూతన కార్యవర్గం లో ప్రెసిడెంట్ గా మాలోత్ రాజశేఖర్ ,వైస్ ప్రెసిడెంట్ తాటి శివకుమార్,సెక్రటరీ పి.సందీప్ ,ట్రెజరీ మాలోత్ చంద్రకళ, అడ్వైజర్ సిహెచ్ ప్రశాంత్, ఉప అడ్వైజర్ డెక్క రమ, జాయింట్ సెక్రటరీ చిర్ర అఖిల్ ఉన్నారు.

### మిత్రుడి కుమార్తె వివాహానికి రూ. 50వేల ఆర్థిక సాయం



గణపురం నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన కొయ్యల మొగిలి గౌడ్ కుమార్తె వివాహానికి 10తరగతి పూర్వ విద్యార్థులు మిత్రులు చేయూతనందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మొగిలి కుమార్తె వివాహ ఖర్చుల నిమిత్తమై 1986-87 బ్యాచ్ చెందిన మిత్రులు కూతురు వివాహ వేడుకలో రూ. 50 వేలను అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ సంపత్ రావు ,శ్రీనివాస్ రెడ్డి, కొయ్యల కుమార్ గౌడ్, బుస రాములు , సమీయుల్లా, బొమ్మ రవీందర్ ,మోరే రాజు, జానా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం అత్యవసర సేవలు మాత్రమే

### - సాధారణ ఓపి ఉండదన్న ప్రిన్సిపాల్

### - మెనూ చార్ట్ ను మార్చే తీరిక లేదు

### - పిల్లల వార్డులో కానరాని రక్షణ చర్యలు

నర్సంపేట, నవంబర్ 17, సూర్య మేజర్ న్యూస్:పట్టణ కేంద్రంలో ఉన్న నూతనంగా ఏర్పాటు నిర్మించిన జిల్లా ఆసుపత్రి లో ఆదివారం నాడు సాధారణ ఓపి సేవలకు మంగళం పాడారు.వాస్తవానికి సెలవు దినాల్లో నిర్దిష్ట సమయం వరకు ఓపి సేవలు అందించాల్సిన అవసరం ఉన్న ఓపి విభాగానికి తాళాలు వేశారు.ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ ని వివరణ కోరగా ఆదివారం అత్యవసర సేవలు మాత్రమే ఉంటాయని,సాధారణ ఓపి కేవలం పండగ రోజుల్లో ఉంటాయని తెలిపారు.





- మెను చార్టు పై పట్టింపు లేదు

పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి లో రోగులకు అందించే ఆహార పదార్థాల వివరాలు తెలిపే మెను ఛార్ట్ పై జిల్లా ఆసుపత్రి పెద్దలకు పట్టింపు లేదు.నాలుగు రోజుల క్రితం అందించిన ఆహార పదార్థాల వివరాలను పొందు పరిచారు.వాస్తవానికి ఏ రోజుకు ఆ రోజు మెను చార్ట్ మార్చాల్సి ఉన్న పట్టించుకునే వారు లేకపోవడం మూలంగా ఈ దుస్థితి దాపురించింది.ఆహారమైన మార్చి పెడుతున్నారా లేక మెను చార్ట్ నే పాటిస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది.

- పిల్లల వార్డు పై పట్టింపు లేదు..

జిల్లా ఆసుపత్రి లో ఉన్న పిల్లల వార్డు పై పట్టింపు లేదు అనడానికి బెడ్ పై పిల్లలు ఫోన్ లు ఆడుతున్న ఆటలు,చూస్తున్న వీడియోలు నిదర్శనం.పిల్లలకు ఫోన్ లు దూరంగా ఉంచాలని చెప్పే వైద్యులే,వారి ముందే సెలైన్ పెట్టుకుని ఫోన్ లో ఆడుతున్న పరిస్థితి.

# సీఎం రేవంత్,ఎమ్మెల్యే రేవూరి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన రైతులు

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పై భూ నిర్వాసితుల హర్షం

### గత ప్రభుత్వం భూ నిర్వాసితులను పట్టించుకోలేదు

### సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రేవూరికి కృతజ్ఞతలు

### సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు - చోల్లేటి మాధవ రెడ్డి

గీసుగొండ నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో భూమి కోల్పోయిన రైతులకి 100 గజాల స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని చెప్పడంతో రైతులు టెక్స్ టైల్ పార్కు పైలాన్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సంగెం మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి,భూ నిర్వాసితులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8సంవత్సరాలుగా భూ నిర్వాసితులను పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేసిందని వాపోయారు.కాంగ్రెస్ ప్రభుత్వం భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తుందని, అందులో భాగంగానే భూమి కోల్పోయిన రైతులకు100 గజాల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ప్రకటించడం హర్షిస్తున్నామని వారు పేర్కొన్నారు.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవతో 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం పట్ల సిఎం కు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవ రెడ్డి,పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేష్,ఇండ్ల రవి,అచ్చ నాగరాజు, మెట్టుపల్లి రమేష్ ,పెంతల ప్రతాపరెడ్డి,కావటి వెంకటయ్య ,మేకల అనిల్, జున్న దేవేందర్,రౌతు నాగయ్య ,జున్న యాకయ్య, జున్న రమేష్, పుచ్చ రాజయ్య , రామచంద్రం, సోలరాజాలు, జక్క మహేందర్,జక్క



వీరస్వామి,జక్క రమేష్, కావట్టి రాజు,పెంతల సంపత్,పెంతల సూరయ్య, చిర్రా సునీల్,రైతులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి నవంబర్17 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ నగరంలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు.వరంగల్ నగరంలోని వాగ్దేవి కళాశాల,తాళ్ల పద్మావతి కళాశాల,సిల్వర్ క్రౌన్ ఉన్నత పాఠశాలలలో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.పరీక్ష నిర్వహణ గదులను,వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఆదేవిధంగా టీటీడీ కళ్యాణ మంటపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం జరిగిన గ్రూప్ త్రీ పరీక్ష మొదటి పేపర్ కు ఉదయం 10,913 అభ్యర్థులకు గాను 5,513 మంది హాజరైనారని, మధ్యాహ్నం గ్రూప్ 3 రెండవ పరీక్షకు 10,913 మంది అభ్యర్థులకు గాను 5489 మంది అభ్యర్థులు హాజరైనారు.కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ బత్తిని చంద్రమోహన్, రీజినల్ కోఆర్డినేటర్, సహాయ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు,జిల్లా బయోమెట్రిక్ ఆఫీసర్ డాక్టర్ శ్యామ్ తదితరులు ఉన్నారు.







## సామాజిక సర్వే సరళిని పరిశీలించిన కలెక్టర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 17 మేజర్ న్యూస్: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో జరుగుతున్న సామజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సరళి నిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, ఎలాంటి పొరపాటుకు ఆస్కారం లేకుండా కచ్చితంగా నమోదులు చేయాలని కలెక్టర్ సూచించారు.సర్వే ప్రక్రియలో ఎన్యూమరేటర్లు సేకరిస్తున్న సమాచారం, నమోదు విధానాన్ని స్వయంగా తనిఖీ చేసిన కలెక్టర్ వారిని అభినందించారు. సర్వే వేగాన్ని పెంచడంతో పాటు, తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు.ఈ సర్వేలో సేకరించిన డేటా నమోదులో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమాచార సేకరణ ఫారాలను పకడ్బందీగా భద్రపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిట సర్వే నోడల్ అధికారి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



జనగామ అర్బన్, నవంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని ఏ. బి. వి. జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ -3 పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.పరీక్షకేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కనక రాజు ను ఏర్పాట్లపై మౌలిక వసతుల కల్పన లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించ కూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. పరీక్షల నిర్వహణ సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలన్నారు.మొదటి రోజు జరిగిన పరీక్ష కి 5446 మంది అభ్యర్థులకు గాను 3107 మంది హాజరయ్యారు కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపి రామ్, చీఫ్ సూపరింటెండెంట్ కనకరాజు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.





# సోమవారం జరిగే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి నవంబర్17 మేజర్ న్యూస్(సూర్య): నవంబర్ 18వ తేదీన (సోమవారం) వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ తెలిపారు.

# ప్రారంభానికి ముస్తాబవుతున్న కాళోజి కళాక్షేత్రం



## పనులను పర్యవేక్షించిన కలెక్టర్ పి ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: కాళోజీ కళాక్షేత్రంలో మిగిలిన పనులు మొత్తం నేటికల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.ఆదివారం బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రాన్ని స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఈనెల 19వ తారీఖున కళాక్షేత్రం ప్రారంభోత్సవం చేస్తున్నారని తెలిపారు. కళాక్షేత్రంలో ఏమైనా చిన్న చిన్న పనులు ఫినిషింగ్, ఎలక్ట్రిసిటీ, ఫౌంటెన్ మొదలైన పనులు రేపటికల్లా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు తో కలిసి హాలులోని ఎలక్ట్రిసిటీ, సౌండ్ సిస్టం పరిశీలించారు. ప్రారంభోత్సవం రోజు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అక్కడ అధికారులకు ప్రారంభోత్సవం సందర్భంగా చేయవలసిన పనులపై సూచనలు చేశారు. అనంతరం పక్కనే ఉన్న హయగ్రీవా చారి మైదానంలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ ని సందర్శించి



అక్కడ ఉన్న అధికారులతో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జి డబ్ల్యు ఎం సి మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ,నవంబర్ 17, సూర్య న్యూస్: ఈనెల 19న హనుమకొండలోని ఆరట్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ఇందిరా మహిళా శక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి బూతు స్థాయిలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త భారీ బహిరంగ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, గ్రామస్థాయి నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఇందిరా మహిళా శక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి ,సంక్షేమ పథకాలకు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కాకతీయ టెక్స్టైల్ పార్కు భూ నిర్వాసితులకు 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలోనే నూతన విద్యా విధానం, ఇంటిగ్రేటెడ్ మోడల్




స్కూల్,రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంపు చేసిందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.పదేండ్ల బిఆర్ఎస్ కాలంలో చేసిన అభివృద్ధి కేవలం 9 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని పేర్కొన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా, మేనిఫెస్టోలో లేని వాటిని కూడా అమలు చేసామన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, రైతు రుణమాఫీపై టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదుక ద్వారా చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు..ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## ఏటూరునాగారం ఎస్ఐ తాజుద్దీన్ వివాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోవిందరావుపేట, నవంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం హారితలో ఏటూరు నాగారం ఎస్సై షేక్ తాజుద్దీన్ వివాహం వేడుకకు మండలం నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. వివాహా మహోత్సవానికి హాజరైన నేతలు ఎస్ఐ తాజుద్దీన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వేంకట కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కిషన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శివ, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



గోవిందరావుపేట, నవంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని కర్లపల్లి గ్రామానికి చెందిన ధరావత్ సరోజన అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోగా ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వేల రూపాయల చెక్కును అందజేశారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులు అందజేసినట్టు తెలిపారు. కాగా కుటుంబానికి మరింత పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, ఎట్టి సమ్మయ్య, వజ్జా సాంబయ్య, మల్లేష్, ప్రవీణ్, నేతాజీ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డకు ఐదు కొలువులు

### గతంలో టి ఎస్ పి కానిస్టేబుల్, అగ్నిమాపక శాఖ, సింగరేణి లో జూనియర్ అసిస్టెంట్ గా

### తాజాగా గ్రూప్ 4 జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికైన అయిత రాజశేఖర్



కాటారం, నవంబర్ 17, మేజర్ సూర్య న్యూస్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అంటే అంత సులభమైన పని కాదు. కృషి పట్టుదల పేదరికం జయించి కొంతమంది నిరుపేదలు, రైతు బిడ్డలు ఏకకాలంలో ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికవుతున్నారు. వారి తల్లిదండ్రుల కష్టాలను చూసి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరిక ఉంటుంది. కానీ ఈ పోటీ ప్రపంచంలో సర్కారు కొలువు సంపాదించడం అంత సులభమైన పని కాదు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న పోటీని తట్టుకొని ముందుకు సాగాలి. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్ రావడమే తక్కువ. ఒకవేళ వచ్చిన విపరీతమైన పోటీ తత్వం ఉంటుందన్న విషయం తెలిసింది. కొంతమంది ఎన్నిసార్లు విఫలమైన అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించరు.. కొంతమందికి కష్టపడ్డ ఫలితం దక్కితే.. మరికొంతమందికి నిరాశే మిగులుతుంది. అయినా వారి ప్రయత్నం మాత్రం విరమించరు. నోటిఫికేషన్లు ఎప్పుడు వెలువడినా పరీక్షలకు సిద్ధమవుతుంటారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఓ యువకుడు పట్టుదలతో చదవి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 5 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. వివరాల్లోకి వెళితే మల్హార్ మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన అయిత జయమ్మ ,స్వామిలకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె .. పెద్ద కుమారుడు హన్మకొండ లో ప్రైవేట్ బ్యాంకులో మేనేజరుగా పనిచేస్తున్నాడు. చిన్న కుమారుడు రాజశేఖర్ 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాదించగా గురువారం విడుదలైన గ్రూప్ 4 పలితాల్లో ఉద్యోగంసాదించి మొత్తం ఐదు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మొదట పంచాయితీ కార్యదర్శి ఉద్యోగం సాధించాడు. ఆ తర్వాత 2017లో టిఎస్ఎస్పి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాదించి కొద్దిరోజులు ఉద్యోగం చేశారు. 2022లో అగ్నిమాపక శాఖ లో, సింగరేణిలో, గ్రూప్ 4 మూడు ఉద్యోగాలకు నోటిఫికేషన్ రావడంతో మూడీటికి పరీక్షలు రాశాడు. మొదట వెలువడిన సింగరేణి ఫలితాల్లో ఉద్యోగానికి ఎంపికై జూనియర్ అసిస్టెంట్ గా డిసెంబర్ 2023లో ఉద్యోగంలో చేరారు. ఉద్యోగం చేస్తుండగానే అగ్నిమాపక శాఖ లో ఉద్యోగం వచ్చింది. తాజాగా గురువారం వెలువడిన గ్రూప్–4లో కూడా ఉద్యోగం సాదించారు. మొత్తం 5 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర మాట్లాడుతూ తను సింగరేణిలోనే కొనసాగుతానని, గ్రూప్ 1, గ్రూప్ 2 సాధించాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు.. తమ సోదరుడు చిన్నప్పటి నుంచి అన్నింటిలో విజయం సాధిస్తున్నాడని, ఐదు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందని రాజశేఖర్ సోదరుడు రాజేందర్ సంతోషం వ్యక్తం చేశారు. చదువుకు పేదరికం అడ్డు రాదు అని, కృషి పట్టుదల ఉంటే ఏలాంటి విజయాన్ని సాధించవచ్చునని పేర్కొన్నారు. పట్టుదలతో చదువుకొని పలు ఉద్యోగాలకు ఎంపిక కావండంతో గ్రామస్తులు రాజశేఖర్ ను అభినందించారు.



## స్నేహితుడి కుటుంబానికి అండ

### 83 వేలు ఫిక్సిడ్ డిపాజిట్

మంగపేట, నవంబర్ 17, సూర్య(మేజర్ న్యూస్):వాహన ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామ పంచాయతీ, పెరకల కుంట గ్రామానికి చెందిన పాండ్ర విష్ణు కుటుంబానికి అతని స్నేహితులు అండగా నిలిచారు. గత 4 ఏండ్ల క్రితం విష్ణు భార్య మృతి చెందగా ఏడాది క్రితం విష్ణు సైతం వాహన ప్రమాదంలో మృతి చెందాడు దీనీతో తల్లిదండ్రులు ఇద్దరిని కోల్పోయిన 5 సంవత్సరంల లెనిన్ కి ఎల్ ఐ సిలో 83 వేల రూపాయల ఫిక్సిడ్ డిపాజిట్ చేసి ఆ బాలునికి అండగా నిలిచారు. ప్రస్తుతం లెనిన్ అతని పెద్దనాన్న పాండ్ర రంజిత్ దగ్గర ఉంటున్నాడు. కార్యక్రమంలో ఎండి మున్నా, అంతటి సాంబయ్య, పగిడిపాల రవి, పగిడిపాల బెనర్జీ, యల్లగొండ రమేష్. నిరంజన్, శ్రీరామ్, వెంకట్, ప్రశాంత్, తిరుపతి, ఆనంద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నిలిచిన బ్రేక్ ఫాస్ట్ పథకం



-అల్పాహారం లేక విద్యార్థుల ఆకలి కేకలు

-సమస్యల సుడిగుండంలో విద్యార్థులు,

- మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అందని బ్రేక్ ఫాస్ట్ బిల్లులు

-బిల్లులు చెల్లించాలని నిర్వాహకుల వేడుకోలు



మంగపేట, నవంబర్ 17, సూర్య(మేజర్ న్యూస్):ఖాళీ కడుపుతో పాఠశాలలకు వస్తున్న బాలల ఆకలిని తీర్చి వారికి విద్యాబుద్ధులు నేర్పించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం పాఠశాలల్లో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ ఈ కార్యక్రమాన్ని గాలికి వదిలేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో చాలామంది ఉదయాన్నే స్కూలుకు వచ్చే సమయంలో ఇంట్లో అల్పాహారం ఏమీ తినకుండానే బయలుదేరుతున్నారు. టెన్త్ విద్యార్థులైతే ప్రత్యేక తరగతుల కోసం మరికొంత ముందుగానే బయలుదేరి వచ్చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు విద్యార్థులు ప్రార్థన సమయంలో కళ్లు తిరిగి కిందపడిపోవడం, మరికొందరు క్లాసుల మధ్యలోనే నీరసించిపోవడం వంటి ఘటనలు జరిగేవి. దీంతో ఉదయం వేళ కూడా విద్యార్థుల ఆకలి తీర్చాలని, రుచికరమైన ఆహారం అందించి వారిని ఇష్టంగా పాఠశాలలకు రప్పించాలని ఈ పథకం అమలు చేసినప్పటికీ, ప్రస్తుతం ఈ పథకం గాలికి వదిలేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సైతం సుమారు 9 నెలల బ్రేక్ ఫాస్ట్ బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. అప్పులు చేసి బ్రేక్ ఫాస్ట్ పెడితే బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులను ఈ విషయం అడిగితే నిధులు లేని కారణంగా బిల్లులు ఆగిపోయాయని చేతులు ఎత్తేశారని నిర్వాహకులు పలువురు వాపోతున్నారు.

**నిధులు లేక బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేత**

నిధులు లేని కారణంగా బ్రేక్ ఫాస్ట్ పథకం నిలివేసినట్టు సంబంధిత విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మధ్యాహ్న భోజన నిర్వహకులకు బిల్లులు రాని విషయం వాస్తవమేనని అందుకొరకె జిల్లా వ్యాప్తంగా పథకం నిలిపివేసినట్టు చెబుతున్నారు.

**బిల్లులు చెల్లించాలి నిర్వాహకుల వేడుకలు**

వెంటనే పెండింగులో ఉన్న బ్రేక్ ఫాస్ట్ బిల్లులను చెల్లించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులు వేడుకుంటున్నారు. అప్పులు చేసి పెట్టామని సుమారు 9 నెలల బిల్లులు అంద లేదని వాపోతున్నారు. తమ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

**పథకం కొనసాగించాలి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి**

బ్రేక్ ఫాస్ట్ పథకం కొనసాగించి, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. అంతేకాకుండా పెండింగులో ఉన్న మధ్యాహ్న భోజన నిర్వహకుల బ్రేక్ ఫాస్ట్ బిల్లులు అందించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మిడ్డే మిల్స్ బిల్లులు సైతం అందించాలి.

# టెక్స్ టైల్ పార్కులో జరిగిన భూ కుంభకోణం పై విచారణ జరిపించాలి




గీసుగొండ నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాకతీయ మేఘ టెక్స్ టైల్ పార్క్ పేరుతో శాయంపేట హావేలి గ్రామానికి చెందిన రైతుల వద్ద నుండి దాదాపు 1300 ఎకరాల భూమిని తీసుకుందని,దానికి గాను ఎకరానికి 100 గజల భూమి,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,ఇంటికో ఉద్యోగం అంటూ మోసపూరిత మాటలు చెప్పి ఏం చేయలేదని బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్ ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం టెక్స్ టైల్ పార్క్ బాధితులకు పట్టించుకోలేదని,పైగా ప్రశ్నిస్తే రైతులను అరెస్టులు చేసి జైల్లో పెట్టారని అన్నారు.కొత్తగా ఏర్పాటైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ నెలలో కాకతీయ మేఘ టెక్స్ టైల్ పార్కును సందర్శించి కేవలం పరిశ్రమలు ఉన్నా స్థలన్ని మాత్రమే చూసి వెళ్లారని,భవిష్యత్తు తరం కోసం 1200 ఎకరాల భూమిని త్యాగం చేసినా భూనిర్వాసితులతో,గ్రామప్రజలతోమాట్లాడటానికి, కష్టసుఖాలు పంచుకోవడానికి ఇష్టపడలేదని తెలిపారు.ఇప్పటివరకు కొంతమంది భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందక చాలామంది రైతులు కాళ్ళ చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయలు,అధికారుల చుట్టు

**కైటెక్స్,గణేషా కంపెనీల నుండి**
**వచ్చే కలుషిత నీటితో చెరువు కాలుష్యం**

**ఇంటికో ఉద్యోగం ఎప్పుడు ఇస్తారో చెప్పాలి**

**భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు**
**ఇచ్చినందుకు సీఎంకు కృతజ్ఞతలు**

**కొంతమంది రైతులకు ఇప్పటివరకు నష్ట పరిహారం అందలేదు**

**శాయంపేట హవేలీలో ఉన్న పాంచాల ఆలయానికి ప్రత్యేక**
**నిధులు కేటాయించాలి**

**బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి - కొంగర రవి కుమార్**





తిరుగుతున్నా కోర్టు కేసులు,మొఖమీద లేరు అనే సాకు చెప్పి అధికారులు తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదే కోర్టు కేసులు ఉన్న భూమిలో ప్రభుత్వం 100 గజాల భూమిని ఎలా ఇస్తుంది అనీ రైతులు అధికారులను ప్రశ్నిస్తే అధికారుల దగ్గర సమాధానం లేదని అన్నారు.గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ,కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ ఆధిమహాలక్ష్మి సమేత పాంచాల రాయస్వామి ఆలయ అభివృద్ధికి దేవాదాయశాఖ నుండి నిధులు మంజూరు చేసి గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దాలని కోరారు.కాగ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రామ భునిర్వాసితుల తరుపునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.అలాగే ఇంటికో ఉద్యోగం ఎప్పుడూ ఇస్తారో చెప్పాలని,కంపెనీల్లో పనీ చేయడానికి కావలసిన శిక్షణ కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెక్స్ టైల్ పార్క్ లో జరిగిన భూ కుంభకోణం పై విచారణకు ఆదేశించి నిందితులను శిక్షించి భూబాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.కైటెక్స్, గణేశా కంపనీల నుండి వచ్చే కలుషిత నీటితో రాళ్ళమటు చెరువు కలుషిత మవుతుందని అన్నారు.








# కనుల పండువగా రేణుక ఎల్లమ్మ విగ్రహాప్రతిష్ట

**బ్రహ్మాండంగా జోగు కార్యక్రమాలు**

**హాజరైన ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ**

రేగొండ,నవంబర్17(మేజర్ న్యూస్ సూర్య): ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం భాగిర్ధిపేట,దుంపిల్లపల్లి గ్రామంలో కనుల పండువగా కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. కాంగ్రెస్ మండల నాయకుడు పెండేల ఉపేందర్ కులస్తులతో కలిసి ఎంఎల్ఏ కి జ్ఞాపిక ని అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే





మాట్లాడుతూ...రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

రేణుకా ఎల్లమ్మ తల్లి ఉత్సవంలో భాగంగా ఆదివారం రోజున జోగు కార్యక్రమంలో గౌడ కుల అధ్యక్షుడు అయిన తాళ్ళపెల్లి రాములు చే రేణుక ఎల్లమ్మ దేవి జోగు కార్యక్రమం విజయవంతం గా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ తెలిపారు. జోగుతో వస్తున్న అమ్మ వారి పూజారులని, సేవకులని, భక్తులని సాధరంగా ఆహ్వానించి, కట్నకానుకలు అందించి తల్లి కృపకు పాత్రులు కాగలరని కొరినారు. ఈ కార్యక్రమంలో



భాగిర్తీపేట ఆలయ కమిటీ అధ్యక్షుడు తాళ్ళపెల్లి రాములు, ఉపాధ్యక్షుడు శ్రీపతి భిక్షపతి, కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సభ్యులు మాటూరి తిరుపతి, మెరుగు బాపు, బోనగని తిరుపతి, శ్రీపతి రాజు, మెరుగు రజినీకాంత్,జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమండ్ల తిరుపతి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీపతి సంతోష్,కాంగ్రెస్ మండల నాయకులు గడ్డం వెంకటస్వామి, సాబిర్ అలీ,పెండెల ఉపేందర్, గౌడ కులస్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదిక సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్17,మేజర్ న్యూస్ (సూర్య): అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదిక సిద్ధం చేయాలనిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, లతో కలిసి 19న హనుమకొండలో జరిగే ముఖ్యమంత్రి ప్రజా పాలన, కార్యక్రమం, రాష్ట్ర,జిల్లా స్థాయి కళాయాత్ర ఏర్పాటు లపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19 మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి హనుమకొండ పర్యటన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించి వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదిక సిద్ధం చేయాలని, అందుకు సంబంధించి జిల్లా నుండి తీసుకోవలసిన చర్యలను వెంటనే చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పరిపాలన పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈనెల 28న జిల్లా కేంద్రంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా,19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు జిల్లాలోనీ సాంస్కృతిక సారధులచే ప్రజాపాలన కళాయాత్ర నిర్వహించుటకు ఇప్పటికే ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయని దాని ప్రకారం జిల్లాలో ప్రణాళిక ద్వారా మూడు కళాబృందాలు ప్రతిరోజు మూడు గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరుగుతుందని



అన్నారు.అందుకు సంబంధించి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జయశ్రీ, డిపిఎం పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

### ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



గణపురం (రూరల్) నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మండలంలోని ఒద్దులపల్లి, గణపురం, మైలారం పీపీసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతుల కు తగిన సదుపాయాలను కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో ధాన్యం అధికంగా వచ్చే అవకాశంఉందని ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పీ సంపత్ రావు, సిఐ మల్లేష్, పిఏసీఎస్ ఛైర్మన్ కన్నెబోయిన కుమార్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్షలు

### భారీ బందోబస్తు మధ్య పరీక్షల నిర్వహణ

### పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

గణపురం (రూరల్) నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య:మండలంలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఆదివారం మండలంలోని చెల్పూర్, లోని ప్రభుత్వ పాఠశాల తో పాటు డిఏవి పాఠశాలలో , అదేవిధంగా గాంధీనగర్






సిఎస్ఐ పాఠశాలలో , గణపురం ఉన్నత పాఠశాల మోడల్ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఉండగా ఒక్కో పరీక్ష కేంద్రంలో 216 మందిని కేటాయించారు ఇందులో ఐదు కేంద్రాలకు గాను మొత్తం 1080 పంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 712 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 368 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల సందర్భంగా అన్ని కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షల సరలిని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పరిశీలించారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

# నేడు ఇందిరా మహిళా శక్తి మేళ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు,కంప్యూటర్ ఎంబ్రాయిడరి,చేనేత వస్త్రాలు ,ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు

వరంగల్ ప్రతినిధి నవంబర్17 మేజర్ న్యూస్(సూర్య): సోమవారం ఉదయం 11 గంటలకు హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఇందిరా మహిళా శక్తి మేళాను జిల్లా మంత్రి ప్రారంభించనున్నారని ఈ మేళాను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో కోరారు.ఈ మేళా లో వరంగల్,హన్మకొండ లతో పాటు పలు ప్రాంతాల చేనేత వస్త్రాలు,వివిధ సౌందర్య ఉత్పత్తులు ప్రదర్శిస్తారని, ఇందులో చేనేత వస్త్రాలు వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, పసుపు మసాలా ఉత్పత్తులు, మహిళల వస్త్రాలపై కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్,కొబ్బరి, పల్లీలు,నువ్వులు ,సన్ ఫ్లవర్ స్వచ్ఛమైన నూనె వివాహమైనా, గృహ ప్రవేశమైనా అవసరమయ్యే ఐరేని, బోనాల కుండలు ఈ మేళాలో విక్రయించనున్నారని అన్నారు.మహిళా స్వశక్తి సంఘాల సభ్యులచే తయారయ్యే విభిన్న ఉత్పత్తుల గురించి తెలుసుకునే ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు.సోమవారం ఉదయం 11 గంటల నుండి రాత్రి




10 గంటల వరకు ఈ మేళా కొనసాగుతుందని,వరంగల్, హన్మకొండ జిల్లాలలోని ప్రజలందరూ ఈ మేళాను సందర్శించి నాణ్యమైన ఉత్పత్తులను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి,తద్వారా చేనేత పరిశ్రమ,వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులను ఆదరించాలని కలెక్టర్ కోరారు.

# కె ఎస్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# పిల్లలకు ఆట వస్తువుల పంపిణీ



తాడ్వాయి నవంబర్ 17మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఉరటం గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కె ఎస్ ఎస్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఆటవస్తుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ కోల సందీప్,ఎటూర్ నాగారం మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్యలు పాల్గొని వారు మాట్లాడుతూ చదువుకునే ప్రాయంలో పిల్లలకు చదువుతోపాటు వ్యాయామ విద్య ఎంతో అవసరమని బాలికలంతా ప్రతిరోజు ఉదయం సాయంత్రం వ్యాయమం చేయడం తమ జీవితంలో భాగంగా ఉండాలన్నారు. సందర్భంగా కె ఎస్ ఎస్ ఫౌండేషన్ చైర్మన్ కోల సందీప్ గారు మాట్లాడుతూ నా యొక్క తండ్రి గారైన కోల సైదులు యొక్క కోరిక మేరకు మా నాన్న కష్టించి సంపాదించిన దానిలో నుండి కొంత భాగం నా పేద ప్రజల కోసం ఖర్చు చేయాలని మా నాన్నగారి యొక్క కోరిక అన్నారు.ఈ కార్యక్రమంలో అంజన్ రావు, మండల టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహ్మద్ రఫీ, రవీందర్, మైపతి సంతోష్, ముదురుకోళ్ల చందు, జనగాం కిరణ్, ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పునర్ వైభవానికి కృషి చేయాలి

### తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభం

జఫర్ గడ్, నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంటు హడ్ హక్ కమిటీ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ హాడ్ హక్ కమిటీ సభ్యులు పుట్ట రజనీకాంత్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 2024-26 సభ్యత నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు సోమ నరసయ్య అధ్యక్షతన వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ చేయలేని విధంగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి 5 ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని సందర్భంగా కొనియాడారు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ సైనికులు స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గట్టు ప్రసాద్ బాబు, మేకల రమేష్ ,మదిరెడ్డి ధర్మారెడ్డి, శ్రీనివాస్, ఎల్ల స్వామి,కలకొట రమేష్,దామోదర్, బికపతి



,కొమురయ్య, సరాంగం,ఎల్లయ్య , సారయ్య , నరసింగం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం




### ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

### సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. రంగయ్య

చెన్నారావుపేట నవంబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి సిహెచ్. రంగయ్య అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండలాల ఏరియా మహాసభను మొగులోజు శారద, పరికి మధుకర్ ల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య హాజరై మాట్లాడడారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తు ప్రభుత్వ ఆస్తులను అమ్మడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో విద్య, వైద్యం, ఉపాధి పైన దృష్టి పెట్టకుండా ప్రజలపై భారాలు మోపేవిధంగా నిత్యవసర ధరలు విపరీతంగా పెంచుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లు విపరీతంగా పెంచుతూ ఎన్నికలు వచ్చిన సందర్భంలో నామమాత్రంగా తగ్గించడంతో పాటు ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన సాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆయన అన్నారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అందించడంలో విఫలమైందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపల్లి బాబు, భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, బిల్లా భూపాల్ రెడ్డి, ఏనుగుతల నరేష్, ఐలయ్య, బొడ్డు రవి, మాదాసి యాకూబ్, కుక్కల సదయ్య, జన్ను రమేష్, కంకర నర్సమ్మ, మొగిలి జనార్ధన్ రెడ్డి, పెరుమాళ్ళ అమరేందర్ రెడ్డి, కుక్కల సతీష్, పోగుల అశోక్, చింతకింది వెంకన్న, లింగాల మల్లయ్య, ఉండ్రాతి రాజు, చినూరి యాకయ్య, కంకల అశోక్, కడిదల కట్టయ్య, మేకల రాజు, నమిండ్ల రవీందర్, కోరె చంద్రకళ, ఏ. మంజుల, కుక్కల రాజు, బోయిని రాజు, వెంకట్ నారాయణ, పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి పరామర్శ



గణపురం (రూరల్) నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయితీ పరిధి పాపయ్యపల్లి గ్రామానికి చెందిన డి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆటో యూనియన్ అధ్యక్షులు దొగ్గెల.సుధాకర్ సోదరుడు దొగ్గెల.చిరంజీవి ఆదివారం ఆకస్మికంగా మృతిచెందగా వారి కుటుంబాన్ని చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి.మధుసూదన్ రావు మాజీ ఎంపిటిసి లు చెన్నూరి.రమాదేవి మధూకర్, దాసరి.రవీందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పిన్నిటి మాధవరావు, పిఎసిఎస్ డైరెక్టర్ బల్గురి.బాబురావు, మోరంచ మాటు మాజీ చైర్మన్ కోల.రవీందర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు బీరెల్లి.రాజు, దొడ్డి బాబు చెన్నూరి రమేష్ ఆముదాల.ఓదెలు నవీన్ తదితరులు పరామర్శించి సంతాపం తెలిపారు.

## సన్మార్గానికి అయ్యప్ప మాల ధారణ దోహదం

### అయ్యప్ప మాలాధారణ గురు స్వామి ఇందారపు లక్ష్మణరావు స్వామి



మంగపేట, నవంబర్ 17, సూర్య(మేజర్ న్యూస్):అయ్యప్ప దీక్ష వల్ల ఏకాగ్రత, క్రమశిక్షణ, ప్రశాంతత, ఆరోగ్యం, ఆత్మవి శ్వాసం పెంపొందుతుం దని అయ్యప్ప మాలా ధారణ గురు స్వామి ఇందారపు లక్ష్మణ్ రావు స్వామి అన్నారు. సన్మార్గంలో నడవడానికి అయ్యప్పస్వామి మాలధారణ దోహదపడుతుం దని తెలిపారు. నియమ, నిష్ఠలతో కూడిన 41 రోజుల అయ్యప్ప దీక్ష వల్ల సత్ఫలితాలు పొందుతారని తెలిపారు.

## టిఆర్ పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డాక్టర్ ఎం సోమనారాయణ



జఫర్ గడ్, నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం సహాయ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన డాక్టర్ మామిడాల సోమనారాయణ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ సోమనా రా యణ మాట్లాడుతూ పద్మశాలి సంఘం హక్కుల కోసం ఎలాంటి లాభా పేక్ష లేకుండా నిరంతరం పోరాడుతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు కు సహకరించిన జిల్లా మండల నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



చిట్యాల, నవంబర్ 17 మేజర్ న్యూస్: మండలంలోని గోపాలపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శంకు స్థాపన భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ సహకారంతో దేవాదాయ శాఖ నుంచి గ్రామంలో రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి రూ.12 లక్షల నిధులు మంజూరైనాయి. రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం ఆదివారం భూమి పూజ కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల శంకర్ గౌడ్, గౌడ సంఘ నాయకులు బత్తిని నారాయణ, పులి కిరణ్, ఏరుకొండ గణపతి, బత్తిని సదయ్య, కోలా వెంకటే శ్వర్లు, పంజాల తిరుపతి తదితరు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవ బహిరంగ సభను

# విజయవంతం చేయాలి



**ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగ కళ్యాణి**

గోవిందరావుపేట నవంబర్ 17మేజర్ న్యూస్ సూర్య: ప్రజా పాలన విజయోత్సవ మహాసభకు యువకులు, మహిళలు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రేఖ కళ్యాణి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి మాట్లాడుతూ నవంబర్ 19న మంగళవారం హన్మకొండ ఆరట్స్ కాలేజ్ గ్రౌండ్ లో ఇందిరా మహిళా శక్తి సదస్సు ప్రజా పాలన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం డిసెంబర్ 7కి తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనను అంతం చేసి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టి సంవత్సరం పూర్తవుతున్న శుభ సందర్భంగా నవంబర్ 14 2024 నుండి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు జరపాలని తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది. ప్రజా పాలనలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రత్ మహిళను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలనే కాంక్ష్యతో సంవత్సర కాలంలో మహిళలకు అనేక పథకాలు రూపొందించారన్నారు. డిసెంబర్ 9 న తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళకు ఉచిత బస్ ప్రయాణం,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద పేదలకు 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అలాగే గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, డ్వాక్రా సంఘాలకు రుణాలు, ప్రతి జిల్లాలో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం ఇలా మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రతి మహిళ నవంబర్ 19 న జరిగే ఇందిరా మహిళా శక్తి సదస్సు ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అర్హత లేని వైద్యుడి పై చర్యలకు వెనుకడుగు

- పరపతి అడ్డు వస్తుందన్న మండలి సభ్యుడు
- అర్హత లేకపోయినా వైద్యుడిగా చెలామణి
- పట్టింపు లేని వైద్యారోగ్యశాఖ అధికారులు

నర్సంపేట, నవంబర్ 17,సూర్య మేజర్ న్యూస్:పట్టణ కేంద్రంలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఓ వైద్యుడు ఎటువంటి విద్య అర్హత లేకున్నా వైద్యుడిగా చెలామణి అవుతున్నారు.వైద్యారోగ్య శాఖ అధికారుల అండతో ఇలా కొన్ని సంవత్సరాలుగా చెలామణి అవుతున్నారు.ఈ మధ్యలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు సైతం అర్హత లేని వైద్యులపై దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారు.కానీ ఆ అర్హత లేని వైద్యుడిని మాత్రం టచ్ చేసే సాహసం చేయడం లేదు.ఈ విషయం పట్ల తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు నరేష్ ను వివరణ కోరగా అర్హత లేని వైద్యుడి పరపతి పెద్దదని ఆయనను ముట్టుకుంటే హైదరాబాద్ నుండి ఫోన్లు వస్తాయని అందుకే ఆయనను ముట్టుకోవటం లేదని చెప్పుకొచ్చారు.కౌన్సిల్ పక్షపాత ధోరణి ఈ ఘటన వెలుగులోకి తెస్తుంది.ఈ పరపతి ఆర్ ఎం పి ల పట్ల మాత్రం అడ్డు రావటం లేదు.అంతే కాకుండా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు కొంత మేర ఈ అర్హత లేని వైద్యుని పట్ల గుర్రుగా ఉన్న ఏం చేయలేని స్థితిలో ఉన్నారు.జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులకు తెలిసిన జిల్లా ఉప వైద్యాధికారి మెప్పు ఉండటంతో అర్హత లేని వైద్యుడి హవా నడుస్తోంది.విచారణ చేసే అధికారులు,చర్యలు తీసుకునే అధికారులు స్పందించి అర్హత లేని వైద్యుడి పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తేవాలి

**పెరిగిన ధరలగలుగునంగా కార్మికుల వేతనాలు పెంచాలి**

**ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం**



ఖానాపూరం నవంబర్ 17,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండల కేంద్రంలోని శ్రీనివాస రైస్ మిల్ వద్ద సంఘం నాయకులు చిన్న పెళ్లి పోశాలు అధ్యక్షతన జరిగిన కానాపురం ఏరియా మిల్ అండ్ హామాలి వర్కర్స్ యూనియన్ సమావేశం లో హమాలీ కార్మికులను ఉద్దేశించి ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగింది. దేశంలో రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కోట్లాది మంది కార్మికులు పని చేయడం జరుగుచున్నది.ఆ అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావటంలేదు, పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కానీ,యాజమాన్యాల ద్వారా కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా శ్రమదోపిడికి గురి కాబడుతున్నారు. ఈ అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి కనీస వేతనాలను అమలు చేయాల్సిన పాలకులు, యాజమాన్యాలకు, పెట్టుబడిదారి వర్గాలకు దాసోహం అంటూ అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మికుల శ్రమను మరింత దోచుకొనుట కు పాలకులు అవకాశం కల్పిస్తున్నారు.గత నాలుగు సంవత్సరాలుగా ఒక దిక్కు కరోణ వైరస్ మూలంగా కోట్లాది మంది కార్మికులు తమ ఉపాధిని కోల్పోయి. చేస్తామన్న పనులు లేక ఆకలితో అలమటిస్తూ ఉన్నప్పటికీ ఆ కార్మికులను పాలకులు ఆదుకోకుండా రోడ్లపై వదిలేసి మరింత దుర్భరమైన పరిస్థితులను కల్పించారు. ఆ కార్మికుల యొక్క ప్రయోజనాలను కాపాడటానికి ముందుకు మాత్రం రాలేదు.అదే పెట్టుబడిదారి వర్గాలకు మాత్రం నష్టాలలో కూరుకుపోయారని అప్పులను రద్దుచేసి పెట్టుబడిదారీ వర్గాలకు, యాజమాన్యాల కి అండగా ఉన్నాయి తప్ప కార్మిక వర్గ ప్రయోజనాల్ని కాపాడుటకు ముందుకు రావడం లేదు. కావున కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సి అవసరం ఎంతైనా ఉన్నది. 22 డిసెంబర్ 2024తో యజమానులతో కార్మిక వర్గం చేసుకున్న గత ఒప్పందము ముగుస్తున్నందున, కార్మికుల వేతనాలను పెరిగిన నిత్యవసర వస్తువుల సరుకుల ధరలకు అనుగుణంగా పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి. కార్మికులకు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలి. 50 సంవత్సరములు నిండిన హమాలీ కార్మికులకు ప్రభుత్వం నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలి. ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి గత కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి, మరింత కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాలను మెరుగుపరచాలి, మహిళా కార్మికులు పనిచేసే ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి, మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలి, పబ్లిక్ రంగ సంస్థల ప్రవేటికరణను ఆపివేయాలి, రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతికి ఉపయోగించుతున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి, అలాగే కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి కనీస వేతనాలు అమలు చేసే వరకు ఐక్యంగా పోరాడాలని కార్మికవర్గానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిన్న పెళ్లి పోషన్న, పుల్లన్న, వెంకటేశ్వర్లు,కొమురయ్య, గుగ్గిళ్ళ రాజు, ఆ దొండ శ్రీను, యాకూబ్, రమేష్, యాకయ్య భూలక్ష్మి, రాణి, మంగమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఏఐఎఫ్టియు తెలంగాణ (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు.

# ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు

### హనుమకొండలో సిపిఐ నిరంతర రాజకీయ పాఠశాల ప్రారంభం




హనుమకొండ , నవంబర్ 17 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని, సమ సమాజ నిర్మాణానికి మార్క్సిజమే దిక్సూచని సిపిఐ ది నూరేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ అని రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరంతర రాజకీయ పాఠశాలను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన రాజకీయ పాఠశాల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించి ప్రజల మధ్య ఉండి ప్రజలను చైతన్యం చేస్తూ ప్రశ్నించే గొంతుకగా ఉన్న సిపిఐ శత సంవత్సరాలు కలిగిందని అన్నారు. శతాబ్ద కాలంగా ఎన్నో పార్టీలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ప్రారంభించి కనుమరుగయ్యాయని తెలిపారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ భారతదేశ స్వాతంత్ర్య



పోరాటంలో సిపిఐ కార్యకర్తలు, నాయకులపై అనేక కుట్ర కేసులు బనాయించినా కూడా, జైల్లో పెట్టి చిత్రహింసలు పెట్టినా కూడా స్వాతంత్రం సిద్ధించే వరకు ప్రజలను చైతన్యం చేస్తూ విశ్రమించని పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదన్నారు. అంతరాలు లేని సమాజ అభివృద్ధికి మార్క్సిజమే ప్రత్యామ్నాయమని, పెట్టుబడి దారి సమాజంలో అంతరాలు లేకుండా పేదవాడు, ధనికుడు తేడా లేకుండా అందరూ సమానంగా బతకాలని, సమ సమాజ స్థాపన కోసం మార్క్సిజం చూపినా సైద్ధాంతిక సిద్ధాంతంతో నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషిస్తూ అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు గావించాలని పిలుపునిచ్చారు. పాలక ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేట్ పెట్టుబడిదారి వ్యవస్థకు అనుకూలంగా మారిపోయాయి అన్నారు. దేశంలో ఉన్న ప్రజలు సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ లక్షలాది కోట్ల రూపాయలను వారికి రాయితీల పేరు మీద కట్ట బెడుతున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టులు ఏమి తెలుసుకోవాలి అనే అంశంపై రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మార్క శంకర్ నారాయణ బోధిస్తూ కమ్యూనిస్టులు దేశంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తూనే మరోవైపు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు. రాజకీయ పాఠశాల కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, వేల్పుల సారంగపాణి, మంచాల రమాదేవి, శంకర్ నాయక్, కొట్టేపాక రవి, కే. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు

### ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ బండారి కుమార్

వెంకటాపురం నూగూరు నవంబర్ 17 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంసిఐ బండారి కుమార్ ఆధ్వ ర్యం లో మహితాపురం క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిం చడం జరిగింది. ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ బండారి కుమార్ హెచ్చరించారు. ఆదివారం మండలంలోని తదితర మార్గాల్లో తిరిగే ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు యూనిఫాం, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండడంతోపాటు వాహన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రయాణికు లను. ఆటోలో డ్రైవర్ పక్కన, చెక్కలపై, వెనుక వైపు ప్రయాణికులను కూర్చోబెట్టరాదన్నారు. విద్యార్థులను చేరవేసే ఆటోలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిబంధనలు పాటించని డ్రైవర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పదివేల మందితో ప్రజా పాలన సభకు దొంతి

- భారీగా తరలించాలని నిర్దేశం
- దొంతి హాజరు అయ్యే అవకాశం
- హాజరైతే అందరి అనుమానాలు పటాపంచలు

నర్సంపేట, నవంబర్ 17,సూర్య మేజర్ న్యూస్:వరంగల్ లో రేపు జరిగే ప్రజాపాలన విజయోత్సవ సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి పదివేల మంది కార్యకర్తలను తరలించాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకులకు సూచించారు.ఈ విషయమై పట్టణ కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యే సమావేశానికి నర్సంపేట నియోజకవర్గం నుండి భారీగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలయి శ్రీనివాస్,పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, రామనంద్,మండల అధ్యక్షులు గోపాల్ నాయక్,తిరుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,హరిబాబు,అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మంద యాకయ్య, మొగిలి వెంకట్ రెడ్డి, సాంబరెడ్డి,వేముల సాంబయ్య, వీరా రెడ్డి,నరేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దొంతి హాజరు పై ఆశాభావం..

రేపు వరంగల్ లో జరిగే ప్రజాపాలన విజయోత్సవ విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరు అవుతారు అనే ఆశాభావం కార్యకర్తల్లో వ్యక్తం అవుతుంది.ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర నర్సంపేట లో జరగక పోవడం తో రేవంత్ రెడ్డికి దొంతి మాధవరెడ్డి కి పడదని రాష్ట్ర స్థాయిలో చర్చ జరిగింది.దానిని బ లపరుస్తూ మాధవరెడ్డి సైతం ఎప్పుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు కలవడం జరగలేదు.అంతే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబాబాద్ పర్యటనకి వచ్చి తిరిగి వెళ్ళే సమయంలో నర్సంపేట మీదుగా వెళ్తూ స్థానిక కార్యకర్తల కు మొహం చాటేశారు. ఆ సమయంలో స్థానిక కార్యకర్తలకు కొంత నిరాశ ఎదురైంది.కానీ ఇప్పుడు అది నాయకుడే హాజరు కావాలని పిలుపు ఇవ్వడంతో స్థానిక కార్యకర్తలు ఒకింత జోష్ లో ఉన్నారు.రేపు జరగ బోయే ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి తో దొంతి మాధవరెడ్డి కలిస్తే స్థానిక కార్యకర్తల సంతోషం మాము లుగా ఉండదు.సామాజిక మాధ్యమాల్లో అయితే పోస్టుల సందడి చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి.మరి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి సమావేశం లో పాల్గొంటారా లేదా అనేది వేచి చూడాలి





# నా అవినీతిని నిరూపిస్తే రాజకీయాలనుంచి తప్పుకుంటా

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి నా మార్కు చూపిస్తా

## అవినీతికి కేరాఫ్ అడ్రస్ కల్వకుంట్ల కుటుంబం

## 19 నజరిగేసీఎం సభకు భారీ జనసమీకరణ చేయాలి

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




స్టేషన్ ఘనపూర్,నవంబర్17,మేజర్ న్యూస్(సూర్య):ఈనెల19న వరంగల్ లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి పర్యటన, అలాగే హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న మహిళా సదస్సు బహిరంగ సభను దిగ్విజయం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ క్రీంద్రంలోని ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో ఆదివారం మండలాల వారీగా నియమించిన ఇన్చార్జీలు, స్థానిక కాంగ్రెస్ ముఖ్యనేతలతో ఎమ్మెల్యే సమావేశమై పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పదివేల మందిని సభ స్థలికి చేరే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్లో రైతుల కోసం 72000 కోట్లను కేటాయించగా ఇప్పటికే 18 వేల కోట్లతో రుణమాఫీ చేశామని, మిగిలిన 13 వేల కోట్లు డిసెంబర్ వరకు విడుదల చేస్తామన్నారు. రైతు భరోసాను కూడా త్వరలోనే ఇస్తామని చెప్పారు. ధాన్యానికి మద్దతు ధరతో పాటు రూ. 500 లు బోనస్ రైతుల ఖాతాలో వేస్తున్నామన్నారు.తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూటిగా సవాల్ విసిరారు. తాను అవినీతికి పాల్పడ్డట్టు సాక్షాలతో నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రామిజీనామా చేస్తానని, శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. రాజయ్యా అధికారంలో ఉండి దళిత బంధు పేరుతో వందలాదిమంది పేద, దళిత బిడ్డలను ఏవిధంగా మోసం చేశారో వారందరిని మీడియా ముందు ప్రజల ముందు తీసుకువచ్చి మీ అవినీతిని సాక్ష్యాలతో రుజువు చేస్తే రాజయ్య రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకుంటావా అంటూ సవాల్ విసిరారు. రాజయ్యకు ఏమాత్రం ధైర్యం ఉన్న ఈ సవాల్ స్వీకరించాలని అన్నారు.అవినీతికి కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబమని పది ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలన కొనసాగించి తెలంగాణ రాష్ట్ర వనరులను దోచుకున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబ సభ్యులు అధికారం అడ్డుపెట్టుకొని చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కేసీఆర్ కూతురు లిక్కర్ కుంభకోణంలో జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం అవినీతికి పాల్పడకపోతే, ఏ తప్పు చేయకపోతే జైలుకు ఎందుకు వెళ్లారో ప్రజలకు చెప్పాలన్నారు. బిజెపి ఉద్దేశపూర్వకంగా జైలుకు పంపితే ఎందుకు తప్పు పట్టడం లేదని ఎందుకు విమర్శించడం లేదని పేర్కొన్నారు. తప్పు చేశారు కాబట్టే మౌనంగా ఉంటున్నారని అన్నారు. గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టు కేటీఆర్ ముందుగానే జైలుకు వెళ్లడానికి సిద్ధమంటూ ప్రకటనలు చేస్తూ ప్రజల సానుభూతి పొందడానికి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. కెసిఆర్, హరీష్ రావులు కాళేశ్వరం అవకతవకలపై కమిషన్ ముందు హాజరు కాక తప్పదని అన్నారు. కేసీఆర్ కుటుంబం ధరణిని అడ్డుపెట్టుకొని వందల ఎకరాల అక్రమాలకు పాల్పడ్డారన్నారు. రైతులను ఏనాడు పట్టించుకోని బిజెపి రైతుల రుణమాఫీ మీద విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. బిజెపి, బీఆర్ఎస్ చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. తన రాజకీయ జీవితంలో డబ్బు తీసుకున్న చరిత్ర లేదని స్పష్టం చేశారు. తన పాలనలో అవినీతి అక్రమాలకు ఆస్కారం లేదని పునరుద్ఘాటించారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అబివృద్దే తన ఎజెండా అని నియోజకవర్గాన్ని రెట్టింపు అభివృద్ధి చేసి తన మార్కు చూపిస్తానని వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధి పై10 ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే అందులో 6 మంజూరు చేసినందుకు గౌరవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గనికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకులం, ప్రస్తుతం ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు ఇవ్వడం జరిగిందని అన్నారు. రెవిన్యూ డివిజన్ గా ఏర్పడిన ఘనపూర్ లో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ ను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందన్నారు. అంతేకాకుండాస్టేషన్ ఘనపూర్ మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుతో పాటు స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఘనపూర్ నుండి నవాబ్ పేట, నష్కల్ నుండి పాలకుర్తి కాల్వ పనులు త్వరలో ప్రారంభం కానున్నయని తెలిపారు. మల్లన్న గండి ఎత్తిపోతల ప్రాజెక్టు రెండు లిఫ్ట్ పనులను జూన్ లో పూర్తిచేసి ప్రజలకు గోదావరి నీళ్ల అందిస్తామని పేర్కొన్నారు. రఘునాథ్ పల్లి, వేలేరు మండలాలకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మజూరుతో పాటు చిల్పూర్ లో ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 300 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని నిరుపేదలకు త్వరలో 6000 వేల ఇందిరమ్మ ఇండ్లను అందించబోతున్నామని వెల్లడించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ మారజోడు రాంబాబు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య,జిల్లా సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఉచిత వైద్య పరీక్షలను వినియోగించుకోవాలి

## డాక్టర్ శివకుమార్



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 17,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వెనకాల గల సంతోషి క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్ దవాఖానలో ప్రతి నెల రెండవ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని న్యూరో వైద్య నిపుణులు డాక్టర్ శివకుమార్ ఎంబీబీఎస్,ఎంసీహెచ్ ఉస్మానియా హైదరాబాద్ వారు ఆదివారం తెలిపారు.ఇందులో భాగంగా మెదడు,వెన్నెముకకు సంబంధించిన సమస్యలు,అలాగే పక్షవాతం మొదలగు సమస్యలు ఉచితంగా పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ శివకుమార్ కోరారు.

# రిజర్వాయర్ ముంపు బాధితులను ఆదుకోవాలి



పర్వతగిరి (నవంబర్ 17 )సూర్య న్యూస్: పర్వతగిరి పెద్ద చెరువు రిజర్వాయర్ ముంపు బాధిత ఎస్సి రైతులు ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిశారు. గత మూడేళ్లుగా తమ పంట పొలాలు రిజర్వాయర్ నీటి ముంపు కు గురై పండడం లేదని, దీంతో మేము ఇప్పటికీ 5 పంటలు నష్టపోయామని చెప్పారు. ఇరిగేషన్ ఆఫీసర్లకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటివరకు నష్టపోయిన ఐదు పంటల నష్టపరిహారం ఇప్పించి, తమకు శాశ్వత పరిష్కారం చూపించి ఆదుకోవాలని వేడుకున్నారు. దీంతో ఆయన స్పందించి ఇరిగేషన్ ఆఫీసర్లతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని, పంట నష్టపరిహారం సైతం ఇప్పించేలా కృషి చేస్తానని ముంపు బాధిత ఎస్సి రైతులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావ్, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర ముంపు బాధిత రైతులు బొట్ల వీరస్వామి, సింగారపు రమేష్, బొట్ల కనకరాజు, బొట్ల పెద్ద వెంకన్న, బొట్ల భాస్కర్, చిన్న పెల్లి దేవేందర్, అర్షం దర్గా స్వామి, జిల్లా శ్రీనివాస్, చేరాలు ,సుమన్ ,పూలమ్మ, శ్రవణ్ ,అనిల్ ,యాకయ్య, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

### అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పోగోట్టుకున్న ఫోన్లు తిరిగి అందజేసిన డోర్నకల్ సిఐ రాజేష్



డోర్నకల్ నవంబర్ 17: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోంతమంది వేరు వేరు సందర్భాల్లో మొబైల్ ఫోన్లు పోగోట్టుకున్నాట్లు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సిఐ రాజేష్ ఫిర్యాదులను స్వీకరించి సిఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి పోయినా ఫోన్ల ఆచూకీ తెలుసుకోని బాధితులకు ఫోన్లు తిరిగి అందజేశారు.పోగోట్టుకున్నావారు తమ ఫోన్లు తిరిగి అందజేసిన డోర్నకల్ సిఐ రాజేష్ కి ధన్యవాదాలు తెలిపారు

# నా భర్త అమాయకుడు

### సురేష్ మరణానికి నా భర్తకు ఎలాంటి సంబంధం లేదు

### కావాలనే నా భర్త మీద కొందరు కుట్రలు చేస్తున్నారు

### నిజ,నిజాలు త్వరలోనే బయటపడతాయి

### ఉపేందర్ భార్య సుజాత





బయ్యారం నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో గత రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని చనిపోయిన కుక్కముడి సురేష్ కు నా భర్తకు మధ్య డబ్బులు సంబంధించిన లావాదేవీలు గొడవలు జరిగి ఆ కారణంగా పురుగుమందు తాగాడని వస్తున్న వార్తల్లో ఎటువంటి నిజం లేదని ఆమె అన్నారు. కుక్కమూడి సురేష్ దగ్గర గతంలో డబ్బులు తీసుకున్న మాట వాస్తవమే ఆ తీసుకున్న డబ్బులు పెద్ద మనుషుల సమక్షంలో వడ్డీతో సహా డబ్బులు ఇచ్చేసామని గత రెండు మూడు నెలల నుండి నా భర్త కు అతనికి ఎలాంటి ఆర్థిక సంబంధాలుగాని, ఫోన్లలో మాట్లాడుకోవడం గాని, నేరుగా కలవడం గానీ జరగలేదని కేవలం నా భర్త మీద కొంతమంది కుట్రపన్ని అలా చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న సురేష్ తో నా భర్త పేరు చెప్పించారని నిజానికి నా భర్తకు అతని ఆత్మహత్యకు ఏం సంబంధం లేదని చెప్పుకొచ్చారు. న్యాయవ్యవస్థ మీద పోలీసు వ్యవస్థ మీద తనకు పూర్తి నమ్మకం ఉందని వారు త్వరలో నిజ నిజాలను పరిశీలన చేసి ప్రజలకు బయటి ప్రపంచానికి నిజ నిజాలు తెలియజేస్తారని ఆశిస్తున్నానని ఆమె తెలియజేసింది...

# గ్రూప్-3 పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు



మహబూబాబాద్,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ ఆదేశాల మేరకు ఆదివారం జరుగుతున్న గ్రూప్-3 పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలలోహొభాగంగా పరీక్షా కేంద్రాలు, బస్టాండ్, ఎఫ్ ఆర్ వోహొసెంటర్, రైల్వే స్టేషన్, నెహ్రు సెంటర్, తొర్రుర్ బస్ స్టాండ్ సెంటర్లలలో బాంబ్ స్క్వాడ్ తినఖీలు నిర్వహించడం జరిగింది ఇ తనిఖీలు ఆర్ఐ అడ్మిన్హొజె.అనిల్ ఆధ్వర్యంలో బీడీ టీం సభ్యులు అంజయ్య, రాజు, కృష్ణ, యాకయ్యలు పాల్గొన్నారు..



## గ్రూప్-3 రాత పరీక్ష సరళిని పరిశీంచిన జిల్లా ఎస్పీ





మహబూబాబాద్,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ ఆదివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను, ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల, మహర్షి విద్యాలయలలోగ్రూప్-3 రాత పరీక్ష సరళిని పరిశీంచారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



### - రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### - ఏపిఎం బానోతు రాములు

మరిపెడ,నవంబరు 17,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం బానోతు రాములు అన్నారు. ఆధివారం ఆయన మరిపెడ మండలంలోని తండ ధర్మారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిరిడి సాయిబాబా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టంచి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలన్నారు. గ్రేడు ఏ ధాన్యానికి రూ. 2320, సాధారణధాన్యానికి 2300 మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా సన్నవడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించనుందన్నారు. ధాన్యానికి మద్దతు ధర పలకాలంటే నాణ్యత ప్రమాణాలు పాటించాలని రైతులకు సూచించారు. రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చేటప్పుడు పూర్తిగా ఎండబెట్టి,మట్టి పెల్లలు,తేమ లేకుండా చూసుకోవాలన్నారు. రైతుల మేలు కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోతు రాంబాబునాయక్, మాజీ సర్పంచ్లు గుగులోతు బాబునాయక్,గుగులోతు లక్పతి,సిసి చందు,విజయ్, శిరిడి సాయిబాబా సంఘం అధ్యక్షురాలు బానోతు బుజ్జి, సభ్యురాలు గుగులోతు విజయ,ట్యాబ్ ఇన్చార్జి గుగులోతు చెన్న.బుక్ కీపర్ గుగులోతు నవీన్,స్వామి, బాలాజీ,రాందాస్,వీరన్న, గుగులోతు లోకేష్,విజయ్, మహిళా సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మరిపెడ మండలంలోని తాళ్ల ఊకల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చామంతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు, మహిళా సంఘంసభ్యులు, రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



### ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి
### దళారులను నమ్మి మోసపోవద్దు
### రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
### రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
### ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం రైతుల బాగు కోసం పని చేస్తుందని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 500 రూపాయల బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు,



వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాల లో ఎవరైనా మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు,డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్,జూలకంటి సీతారాం రెడ్డి, చెరుకుపల్లి నాగమ్మ, బండారి మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్, తమ్మిశెట్టి వెంకటపతి, రాసమళ్ళ నాగేశ్వర్ రావు,కిషన్ నాయక్,నాయిని శ్రీనివాస రెడ్డి, బరిగెల ఉపేందర్రాంజి నాయక్‌లు, గ్రామ అధ్యక్షులు,మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు,వార్డ్ నెంబర్లు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# రాము తండాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్



ఇనుగుర్తి, నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని రాము తండాలో ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం మురళి నాయక్ మాట్లాడుతూ దళారులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యం అమ్మాలని,రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,బైరు అశోక్,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డ్ మెంబర్లు,యూత్ నాయకులు, కార్యకర్తలు,అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ జెండా ఎగరాలి
## సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి





మహబూబాబాద్,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తల మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం 23వ వార్డు పరిధిలోని భద్రన్న కాలనీ లో జరిగింది. ఈ సమావేశానికి చింతకుంట్ల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ కి మెజార్టీ వార్డుల్లో గెలిపించాలని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 23,24,9 వార్డుల్లో కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారన్నారని ఈ వార్డుల్లో గత ఎన్నికల్లో తక్కువ మెజార్టీతోటి సిపిఐ శ్రేణులు ఓడిపోయారని రాబోతున్నటువంటి ఎన్నికల్లో ఈ వార్డులలో జెండా ఎగరేయడం తప్పదని అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీలో మెజార్టీ వార్డులలో గెలుచుకొని మున్సిపాలిటీపై ఎర్రజెండా ఎగిరేస్తామని అన్నారు. సిపిఐ గెలిచిన వార్డుల్లో నిస్వార్థంగా ప్రజలకు పాలన అందిస్తున్నట్టు వారు తెలిపారు 2014లో నాడు 22 21 23 వార్డుల్లో గెలిచి నిజాయితీగా పనిచేశామన్నారు మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 22 36 వార్డుల్లో గెలిచి ప్రజల కోసం పనిచేస్తున్నామని తెలిపారు. వార్డుల్లో నిధులు వచ్చినా రాకున్నా వేరే రూపకంగా ఎమ్మెల్సీల నిధులు ఎమ్మెల్యేల నిధులు మరీ తీసుకోవచ్చి అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు కరోనా కష్టకాలంలో వార్డుల్లో ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉందామన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడ్డామని అన్నారు రాబోతున్నటువంటి మున్సిపల్ ఎన్నికల్లో మానుకోటలో ఉన్నటువంటి మెజార్టీ వార్డులలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎంతమంది ఉన్నా ప్రజల కోసం కొట్లాడుతామని తెలిపారు గెలిచినా ఓడిన సిపిఐ ప్రజల పక్షం అని తెలిపారు గత ఎన్నికల్లో టిఆర్ఎస్ సిపిఐ గెలవకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా రెండు వార్డుల్లో గెలిచి ఏడు వార్డుల్లో అత్యల్పంగా తక్కువ మెజార్టీతోటి ఓడిపోయామన్నారు అయినా కూడా ఓడిపోయిన భయపడకుండా అనునిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ పని చేస్తున్నామని తెలిపారు, 22 24 9 వార్డుల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మాలోతు రవీందర్, నాగేల్లి యాకమ్మ, ఎండి మహమూద్, ఎర్రోజు పద్మ, ఆలేటి మహేష్, భీమరాజు వెంకన్న, రామ్ చందర్, విక్రమ్, విజయ్ వీరేందర్, శ్రీకాంత్, పాల్, శ్రీనివాస్, నటరాజ్, అంజలి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులనుఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



నెల్లికుదురునవంబర్ 17మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనిమదనతుర్తి గ్రామానికి చెందిన మంగి శేఖర్ కుమార్తె సుమ వివాహంమహబూబాబాద్ లోని ఏ బి ఫంక్షన్ హాల్ లోఆదివారం ఘనంగా నిర్వహించారు.నూతన వధూవరులు సుమ సంజయ్ లవివాహానికి హాజరై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీనాయకులుమదనతుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు,గ్రామపార్టీ అధ్యక్షులు కొప్పుజనార్ధన్, మాజీ ఉపసర్పంచ్ గోపగాని యాకన్న,మండల పార్టీ ప్రచార కార్యదర్శి ఎండి మౌలానా,మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొక్కు జగ్జీవన్,మండల కార్యదర్శి పయ్యావుల బిక్షం,వాడకాపురం వెంకన్న నూతన దంపతులను ఆశీర్వదించారు.

## ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం

### హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ



పరకాల రూరల్ నవంబర్ 17 మేజర్ న్యూస్ :నడికుడ మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త సమీక్ష సమావేశం ఎమ్మార్పీఎస్ నడికుడ గ్రామ శాఖ అధ్యక్షుడు దుప్పటి శ్రీకాంత్ మాదిగ అధ్యక్షతన మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన మండల కమిటీల మరియు గ్రామ కమిటీల నిర్మాణంలో భాగంగా ఆదివారం నడికుడ మండలంలోని ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను నమ్మించి మోసం చేసిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై మాదిగలు తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డీఎస్సీలో మాదిగలకు అన్యాయం జరిగిందని గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ ఫోర్త్ నియామకాలు చేయకముందే వర్గీకరణకు ఆర్డినెన్స్ ద్వారా బిల్లు ప్రవేశపెట్టి తర్వాత నియామకాలు చేపట్టి మాదిగలకు నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలుపుకోవాలని లేనిపక్షంలో మాదిగలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని తెలిపారు. నడికుడ మండల ఎమ్మార్పీఎస్ కమిటీని ఈనెల 20వ తేదీ 10 గంటలకు నడికుడ మండల కేంద్రంలో నిర్మాణం చేయనున్నారు. కావున నడికుడ మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల మరియు మాదిగ రక్త బంధువులు పాల్గొని ఎమ్మార్పీఎస్ నడికుడ మండల కమిటీ నిర్మాణం కోసం సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల గ్రామ కమిటీల నాయకులు దుప్పటి లడ్డు రామంచ నరేష్ దండు సిద్దు రాము రాజేష్ దుప్పటి దుప్పటి క్రిస్టఫర్ దుప్పటి రాజన్న రాకేష్ రాజ్ కుమార్ మరియు వివిధ గ్రామాల మాదిగ కుల పెద్దలు పాల్గొన్నారు.

## గణేష్ పల్లిలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



మొగుళ్ల పల్లి నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్లపల్లి మండలంలోని గణేష్ పల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నగలగాని వీరేశం గోపాల్ తల్లి నగలగాని లచ్చుమ్మ (70). ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి చేశారు . అయన వెంట చిట్యాల మండల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్. మొగుళ్ళపల్లి మండల సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు చదువు అన్నా రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జూపక భాస్కర్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల నెరవేరేది ఏనాడో

**- దీపావళికి రావలసిన ఇందిరమ్మ ఇల్లు వాయిదేనా**

**- సంక్రాంతి కైనా వచ్చేనా**

**- ఇందిరమ్మ కమిటీ ఆమోదం ఎప్పుడో**



మరిపెడ,నవంబర్ 17,మేజర్ న్యూస్(సూర్య):సొంత ఇంటి కల నెరవేరేది ఏనాడో,దీపావళికి రావాల్సిన ఇందిరమ్మ ఇండ్లు ఇంకా రాకపాయె ఎప్పుడు వస్తాయని నిరుపేద ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఒకే ఇంట్లో గడుపుతున్న నిరుపేద ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాకపోయే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా ఇందిరమ్మ ఇల్లు కల సహకారం అయ్యేనా అని ఆశతోటి నిరుపేద కుటుంబాలు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు సంబంధించిన విధి విధానాలు రావడంతో నిరుపేదలకు మళ్లీ ఆశలు మొదలయ్యాయి .గత నెలలో ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాల కోసం పూర్తి చేసిన ఇందిరమ్మ కమిటీలకు త్వరలో ఆమోదం లభిస్తుందని అనుకున్న ప్రజలు గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అక్కడక్కడ నిర్మించగా అవి కొన్ని చోట్ల పూర్తి కాగా మరికొన్ని ప్రాంతాలలో సంపూర్తిగా నిలిచాయి కనీసం పూర్తి చేసిన వాటిని సైతం గత ప్రభుత్వ లబ్ధిదారులకు కేటాయించలేదు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదలకు. సొంతింటి కల నెరవేర్చడంపై దృష్టి సారించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పథకం పేరుతో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున స్థలం ఉన్నవారికి ఇంటిని నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి నెలలో ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం ఏడు నెలలు పూర్తయి ఎనిమిదో నెల గడుస్తున్నా ఇంతవరకు ఒక అడుగు కూడా ముందుకు వేయకపోవడానికి కారణాలు ఏంటో తెలియడం లేదు,ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వాన్ని ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

**ఇప్పటివరకు ఒక్క ఇల్లు మంజూరుకాలే**

ఇందిరమ్మ పథకంలో భాగంగా పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున ఇస్తామన్న ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలో ప్రకటించింది ప్రభుత్వం ఏర్పడే 11 నెలలు కావస్తున్న ఇంతవరకు ఒక ఇల్లు కూడా మంజూరు చేయలేదు కనీసం దీనికి సంబంధించిన ప్రక్రియ ఓ కొలిక్కిరాలేదు. మొదటి ఏడాది నాలుగున్నర లక్షలు ఇళ్లను మాత్రమే మంజూరు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం కనీసం ఎందుకు అవసరమైన నిధులు కూడా పూర్తిగా బడ్జెట్లో కేటాయించలేదు,ఇంతవరకు మొదటి విడత నాలుగు నెలల లక్షల మంది లబ్ధిదారులు ఎంపిక పూర్తి కాలేదు గ్రామసభలో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని మొదలు ప్రకటించిన ప్రభుత్వం ఆ తర్వాత లబ్ధిదారులు ఎంపికకు గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

# ప్రజల పక్షాన డిజిటల్ మీడియా నిలబడాలి



**ప్రజల్లో ఉమ్మడి రాజకీయ చైతన్యాన్ని పెంచాలి**

**డీఎంజేయూ ఆవిర్భావ సభలో**

**ప్రముఖ జర్నలిస్ట్ పాశం యాదగిరి**

**మహబూబాబాద్ లో ఆవిర్భావ సభ,జెండా ఆవిష్కరణ**



మహబూబాబాద్,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):- డిజిటల్ మీడియా ప్రజల పక్షాన నిలబడి పేద ప్రజల బతుకు జీవితాలను వెలికి తీయాలని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి,సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుప్రభ కాన్ఫరెన్స్ హాల్లో డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్(డిఎంజేయూ) జెండా ఆవిష్కరణ ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి చేయగా అనంతరం ఆవిర్భావ సభ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన యాదగిరి,కరుణాకర్ రెడ్డి లు మాట్లాడుతూ... మీడియా అంటే గుత్తాధిపత్యం లో నడుస్తున్న వ్యవస్థ అని దానికి భిన్నంగా సోషల్ మీడియా కామన్ మ్యాన్ సామాన్యుల జీవితాలను చూపించాలన్నారు. సమాజాన్ని చైతన్యం చేయడంలో డిజిటల్ మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. జర్నలిజంకి కేంద్ర బిందువు విమర్శాత్మకమైనటువంటి ఆలోచనే. పేదోడి గొంతుకగా డిజిటల్ మీడియా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానుకోట సీనియర్ జర్నలిస్టు కల్లూరి ప్రభాకర్,యూనియన్ వ్యవస్థాపకులు ఎంపెల్లి ముత్తేష్, జాతీయ గౌరవాధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్, జాతీయ నేత చందా శ్రీనివాస్(సిఎస్ రావు), ఆంధ్రప్రదేశ్ నాయకులు సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కడమంచి చెన్నయ్య, కేతోజు వెంకటాచారి, మంద వేణుగోపాల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్ణ కుమార్, గుడాల సునీల్ చంద్ర, రాష్ట్ర నాయకులు యార సాంబయ్య, స్థానిక నాయకులు లక్ష్మయ్య, అమీర్, యాకాంతం, కిషన్ రావు, మాదాసు మహేష్, పవన్, శ్రీనివాస్, నరేందర్ తోపాటు ఆయా జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం






## ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

మహబూబాబాద్,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక వేడుకల మందిరంలో ఆదివారం తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల కౌన్సిల్ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యేహా మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు చదువుతున్నారని వారిని ఉన్నత శిఖరాలకు తీసుకొచ్చే బాధ్యత ప్రధానోపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. అలాగే ప్రధానోపాధ్యాయుల సమస్యల లైనప్రతి మండలానికి ఎంఈఓ పోస్ట్లను అప్గ్రేడ్ చేసి సీనియర్ ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించుటకు, నియోజకవర్గానికి ఒక ఉప విద్యాశాఖ అధికారి ఉండే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తానని అన్నారు. అలాగే పాఠశాలలో మౌలిక వసతులు కల్పించుట గాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమ్మ ఆదర్శ పాఠశాలలు పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వము పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వము 30 వేల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన ఘనత ప్రజాపాలన ప్రభుత్వాందేనని అలాగే 11,000 ఉపాధ్యాయ పోస్టుల నియమకం చేపట్టి అన్నా మాట ప్రకారం నిలబెట్టుకున్నదని అన్నారు. జిహెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాష్ మాట్లాడుతూ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలలో మధ్యాహ్నం భోజనం సంబంధించిన పెండింగ్ బిల్లుల వెంటనే చెల్లించాలని ఈ విషయంలోహాఏజెన్సుల ద్వారా మధ్యాహ్నం భోజనం వడ్డించాలని మధ్యాహ్నం భోజనం బాధ్యతల నుండి ఉపాధ్యాయుని తప్పించాలని కోరారు పాఠశాలల సంబంధించిన గ్రాంట్స్ ను ధరల ప్రకారం గ్రాంట్స్ పెంచాలని. రాష్ట్ర ప్రభుత్వము జిహెచ్ఎంఎల్ లకు వెంటనే సర్వీస్ రూల్స్ వర్తింపజేసి తదుపరి ప్రమోషన్ ఇప్పించాలని కోరారు. ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చురాం నాయక అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందుల శ్రీరాములు. జిల్లాప్రధాన కార్యదర్శి తుమ్మ వెంకటేశ్వర్లు ట్రెజరరీ సమ్మె వెంకటేశ్వర్లు హెడ్ కొటర్ సెక్రెటరీ శంకర్ నాయక్. బాలాజీ, అనిత దేవి, పులచంద్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు అనంతరం జిల్లాలోని నూతనముగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈవో లకు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణ కమిటీ ఎన్నిక



మొగుళ్ల పల్లి నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్ల పల్లి విశ్వబ్రాహ్మణ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణ కమిటీ నీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా ఎలకంటి యోగేంద్ర చారి, ప్రధాన కార్యదర్శిగా ఎల కంటి రవీంద్ర చారి, కోశాధికారిగా తంగళ్ళపల్లి శంకరమూర్తి, ఉపాధ్యక్షులుగా చేల్లోజు నరసింహ చారి, సహాయ కార్యదర్శులుగా ఎలకంటి రమేష్, తంగళ్ళపల్లి వీరబ్రహ్మం, కార్యవర్గ సభ్యులుగా వీణవంక సునీల్,లక్ష్మీనారాయణ,నిరంజన్,ప్రసాద్,వీరాచారి, ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# ఎక్సైజ్ సిబ్బంది అంటూ సోదాలు

- ఇంట్లోకి ప్రవేశించి దౌర్జన్యం

- పోలీసులను ఆశ్రయించిన బాధితులు



మరిపెడ,నవంబరు 17,మేజర్ న్యూస్(సూర్య):ఎక్సైజ్ సిబ్బంది అంటూ మా ఇంట్లోకి చొరబడి మాపై భౌతిక దాడి చేశారని మాకు న్యాయం చేయాలని బాధితులు మరిపెడ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీపరిధిలో ఆదివారం జరిగింది. బాధితులు పొన్నం రుక్మిణి, వినయ్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయాన్నే నలుగురు వ్యక్తులు తమ ఇంటికి వచ్చి మందు అమ్ముతున్నారా అని అడుగుతూనే ఇంట్లోకి ప్రవేశించారు. ఎవరు అని ప్రశ్నించగా ఎక్సైజ్ సిబ్బంది అంటూ ఇంట్లోని బీరువా, మంచాలు,బాత్రుంలూ అన్ని సోదాలు చేశారని, ఇదేమిటని ప్రశ్నించగా తనపై భౌతికంగా దాడి చేశారని పొన్నం రుక్మిణి వాపోయారు. ఇంట్లోని లిక్కరు సీసాలు తీసుకుని తమని భయభ్రాంతులకు గురి చేసిన జిన్నా శ్రీను, బానోత్ బీమి, జిన్నా నవీన్, ఇస్లావత్ లాల్ సింగ్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ జరుపుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల



మొగుళ్ల పల్లి నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ దొమ్మటి శ్రీలత ఓదెలు కూతురు స్రవంతి,ఉదయ్ భాస్కర్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోడా రి రమేష్. సర్పంచుల పోరం మాజీ మండల అధ్యక్షులు చదువు అన్నా రెడ్డి, జూపక భాస్కర్, నాగలగాని తిరుపతి ,నిమ్మల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్ల పల్లి నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి మండల కేంద్రం లో నీ అమ్మ గార్డెన్లో జరిగిన వివాహ వేడుకల్లో భూపాల్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మొగులపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సారంగపాణి కుమారుడికి మండలంలోని పర్లపల్లి మాజీ సర్పంచ్ దోమ్మటి ఓదెలు కూతురు వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, గాజుల పరశురాములు, చిలుకూరి దేవేందర్ రెడ్డి , గట్టయ్య , నరసయ్య, బండారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నెల్లికుదురు నవంబర్ 16 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్న గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులుకాసం రంజిత్ రెడ్డిజన్మదిన వేడుకలనుమండల కేంద్రంలోని అమూల్య గార్డెన్స్ లో శనివారం మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుసత్యపాల్ రెడ్డి,లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రంజిత్ రెడ్డిని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలనుఘనంగా నిర్వహించారు.అనంతరం రంజిత్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలుకృషి చేస్తామనిఅన్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలు తనపై చూపిస్తున్న అభిమానానికి ప్రేమకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలోడిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మాజీవైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు రామారావు,మౌనేందర్,పులి వెంకన్న,గుండ్లపెల్లి యాకయ్య,ఇట్టే దేవేందర్ రెడ్డి,రావులసతీష్,సారంపెల్లివెంకట్ రెడ్డి పెరుమాండ్ల సమరం,వడ్డెబోయిన బాబురావు,నెలకుర్తి వెంకటరెడ్డి,ఆకుతోట సంతోష్,పెరుమాండ్ల మురళి,శంకర్,బొల్లు లింగమూర్తి,బూతరాజు శ్రీను,డాక్టర్ వెంకటేశ్వర్లుతదితరులు ఉన్నారు.

## డిఏవో ఆదేశాలతో పంట క్షేత్రాలను పరిశీలించిన ఆర్ఏఆర్ ఎస్ శాస్త్రవేత్త

### స్క్వేర్ మీటర్ కొలతలతో వరి గొలుసుల సేకరణ



శాయంపేట, నవంబర్ 16, ( సూర్య న్యూస్ ) : మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన రైతులు పండించిన జైశ్రీరామ్ గోల్డ్ వరి పంట క్షేత్రాలను ఆర్ఏఆర్ఎస్ వరి విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి.వెంకన్న శనివారం సందర్శించి పరిశీలించారు. శాయంపేట సాయి ఫర్టిలైజర్ లో యశోద కంపెనీకి చెందిన జైశ్రీరామ్ గోల్డ్ వరి విత్తనాలను హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన రైతులు కొనుగోలు చేసి పంట సాగు చేశారు.జైశ్రీరామ్ గోల్డ్ వరి విత్తనాలలో కల్తీ విత్తనాల వల్ల పంట నష్టపోయామని నవంబర్ 8న మండల వ్యవసాయ అధికారి గంగాజనులకు ఫిర్యాదు ఇవ్వడంతో, ఆమె జిల్లా వ్యవసాయ అధికారికి లేఖ రాశారు. డిఏవో ఆదేశాల మేరకు ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ సీడ్ ఆఫీసర్ పి.నవ్యక్, జిల్లా ఏఓ టెక్నికల్ శ్రీధర్, ఏవో గంగా జమున, ఎస్ఐ సిహెచ్ ప్రమోద్ కుమార్ లు రైతుల సమక్షంలో అంత క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. రైతులు ఏ పద్ధతిలో పంట సాగు చేశారో వివరాలను అడిగి తెలుసుకోగా వెదజల్లే పద్ధతిలో పంట సాగు చేశామని రైతులు తెలిపారు. మారజోడి నిరంజన్ రావు, రాయరాకుల మొగిలి తో పాటు మరి కొంతమంది రైతులు పంట క్షేత్రాలను పరిశీలించి పంట క్షేత్రం నుండి స్క్వేర్ మీటర్ కొలత చొప్పున గొలుసులను సేకరించారు. మంచి విత్తనాల గొలుసులతోపాటు, కల్తీ విత్తనాల గొలుసులను లెక్కించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త వెంకన్న మాట్లాడుతూ డిఏవో ఆదేశాల మేరకు పంట క్షేత్రాలను పరిశీలించామని, వివిధ దశల్లో పొలాలు ఉన్నట్లు తెలిపారు. మీటర్ స్క్వేర్ కొలత ఆధారంగా సీడ్స్ సేకరించామని పరిమితి స్థాయి లెక్క కట్టి వారం రోజుల్లో నివేదికల జిల్లా వ్యవసాయ అధికారికి అందజేస్తామని అన్నారు. నివేదిక ఆధారంగా డిఏవో చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# రైతులను రారాజును చేయడమే నూజివీడు సీడ్స్ వారి లక్ష్యం




### నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం తోనే రైతులకు అధిక దిగుబడి

### -నూజివీడు సీడ్స్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్




కొత్తగూడ నవంబర్ 16 (మేజర్ న్యూస్ (సూర్య)రైతులను రారాజు గా తీర్చిదిద్దడమే -నూజివీడు సీడ్స్ లక్ష్యం అని,నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడంతోనే రైతులకు దిగుబడి- ఎక్కువ వస్తుందని నూజివీడు సీడ్స్ వరంగల్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్ అన్నారు. శనివారం రోజున మండలంలోని గుంజేడు గ్రామానికి చెందిన భూక్య భద్రు అనే రైతు పొలం లో వేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం పై నూజివీడు సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనకు హాజరైన ఏ ఎస్ ఎం మురళీమోహన్ మాట్లాడుతూ రైతులు అన్ని విధాల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి లాభాలను పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి వరి వంగడంతోనే సాధ్యమని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం రైతు వేసిన సంధ్య వరి వంగడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ యొక్క సంధ్య వరి వంగడం ఎటువంటి తెగుళ్ళకైనా తట్టుకుంటుందని, ఇతర రకాలతో పోల్చుకుంటే ఈ యొక్క సంధ్య వరి వంగడం అధిక గింజలను,అధిక బరువు ను కలిగి ఉంటుందని అన్నారు. నూజివీడు సీడ్స్ కంపెనీ గత యాభై సంవత్సరాల నుండి రైతులకు మేలైన విత్తనాలను అందిస్తున్నదని ఈ యొక్క విత్తనాలను వేసిన రైతులు అధిక లాభాలను పొందుతున్నారని అన్నారు. కావున రైతులు అంత కూడా అధిక దిగుబడి పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి నాణ్యమైన మేలైన విత్తనాలతోనే సాధ్యమని అన్నారు.ఈ యొక్క రైతు క్షేత్ర ప్రదర్శనకు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ సేల్స్ ఆఫీసర్ పి.నాగరాజు కొత్తగూడ టీ ఎఫ్ ఏ రాజ్ కూమార్, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగలకు అందుబాటులో తాళం చేతులు పెట్టొద్దు

### మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య



కేసముద్రం,నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):ఇంటి నుండి బయటకి వెళ్లేటప్పుడు తాళం చేతులు వెంట తీసుకువెళ్లాలని,ఇంటి దగ్గరే తాళం చేతులు ఉంచడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. కేసముద్రం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మురళీధర్ రాజ్ తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ సర్వయ్య మాట్లాడుతూ.. విలువైన ఆభరణాలు,నగదు, ముఖ్యమైన పత్రాలు ఇళ్లల్లో, బీరువాలో పెట్టి ఇంటి నుండి బయటకు వెళ్లే సందర్భంలో తాళం వేసి అట్టి తాళం చెవిని ఇంటి గుమ్మం పై భాగాన,చుట్టూ ప్రక్కల ఇంటి ఆవరణంలో పెట్టరాదని,తాళం చేతులు వెంట తీసుకుని వెళ్లాలని సూచించారు.తాళం చేతులు ఇంటి ఆవరణంలో అందుబాటులో ఉండడం వల్ల దొంగలకు దొంగతనాలు సులభంగా చేయడానికి వీలవు తుందని తెలిపారు.అలాగే బీరువాలో విలువైన వస్తువులు,బంగారం, నగదు, ఉంచి అట్టి బీరువా తాళం చేతులు మంచం పరుపు క్రింద,తల దిండ్ల క్రింద, అందుబాటులో ఉంచవద్దని అలా ఉంచిన యెడల దొంగలు ఇంట్లో జొరబడితే సులభంగా చోరీకి గురవుతారని తెలిపారు.ఇంటి తాళాలు, బీరువా తాళాలు తమ వెంట తీసుకువెళ్లడం వల్ల దొంగ తనాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని సీఐ సర్వయ్య తెలిపారు. అలాగే ప్రయాణంలో ఆభరణాలు సంచులలో బ్యాగులలో ఉంచవద్దని, విలువైన వస్తువులతో ప్రయాణం చేయరాదని తెలిపారు.సుదూర ప్రాంతాలకు ,యాత్రలకు వెళ్లేటప్పుడు ఇంటి చుట్టుపక్కల వారిని అప్పుడప్పుడు ఇంటి వైపు గమనించాలని చెప్పి వెళ్లాలని సీఐ సర్వయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



కేసముద్రం, నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):లయన్స్ క్లబ్ జిల్లా కో ఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి సహకారంతో కేసముద్రం విలేజ్ లోని 30 మంది పేద వృద్ధులకు కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుప్పట్లు తీసుకున్నవారు చలికాలం సమయంలో తమకు దుప్పట్లు అందజేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి, కేసముద్రం లయన్స్ క్లబ్ ఫాస్ట్ జెడ్ సి చిర్ర యాకాంతం గౌడ్, ఎర్నం శ్రీరాములు, క్లబ్ సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి, ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ, సభ్యులు బెజ్జం ప్రేమ్ కుమార్, మారం సమ్మిరెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సట్ల శివ భరత్,దాసరి అశోక్, పరాంకుశం శ్రీహరి, మడిపెద్ది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సహ చట్టం 2005 బోర్డులు ఏర్పాటు చేయాలి



వర్ధన్నపేట. 16నవంబర్(మేజర్ న్యూస్ సూర్య):వర్దన్నపేట నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులను ఏర్పాటు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు ఎద్దు రాహుల్ డిమాండ్ చేశారు.శనివారం పర్వతగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 బోర్డులను ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని కోరుతూ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వర్దన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు ఎద్దు రాహుల్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్దమైన సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని,గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల యందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయలని అదేవిదంగా కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమాచారాన్ని పూర్తి స్థాయిలో తెలిసేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 4(1) (8) (ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17 అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు.సమాచార హక్కు చట్టం -2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖాపరమైన అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సమ్మన్,దినేష్, రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



## ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కలువల, కేసముద్రం విలేజ్, మహమూద్ పట్నం, ఇనుగుర్తి మండలం లోని రాములు తండాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏకకాలంలో లక్ష రూపాయలను రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రూ 2 లక్షల రుణమాఫీని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారంగా రైతులకు 18 వేల కోట్లతో రుణమాఫీ చేయగా మిగిలిన రైతులకు 13 వేల కోట్లను డిసెంబర్ 30 తారీఖు లోపు మంజూరు చేసి రుణమాఫీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సన్న ధాన్యానికి బోనస్ కింద క్వింటాకు 500 రూపాయలు ఇస్తానని మేనిఫెస్టో చెప్పిన ప్రకారంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన రైతులకు ఇవ్వడం జరుగుతుందని,20 కింటాలు ధాన్యం దిగుబడి వస్తే రైతుకు ఒక ఎకరానికి పదివేల రూపాయలు బోనస్ గా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఇంతకన్నా రైతు ఆర్థిక ఎదుగుదలకు కృషి చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పక తప్పదని ఎమ్మెల్యే మురళి నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్ విండో ల చైర్మన్లు మర్రి రంగారావు,దీకొండ వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అంబటి మహేందర్ రెడ్డి,అల్లం నాగేశ్వరరావు, నాయకులు బండారు వెంకన్న,బండారు దయాకర్,సింగిల్ విండో డైరెక్టర్లు బీరం గోపాల్ రెడ్డి,శ్రీనివాస్, బొడ్డు లక్ష్మి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అయుబ్ ఖాన్,యాదగిరి, గండి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గంట అశోక్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, ఎంపీడీవో ఉదయశ్రీ, ఇన్చార్జి తాసిల్దార్ ఎర్రయ్య, సీఈఓ వెంకటాచలం పాల్గొన్నారు.



### తాజా మాజీ సర్పంచ్ రాజన్న నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల నవంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని నల్లకుంట తండా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బానోతు రాజన్న నాయక్ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని బానోతు రాజన్న ను శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యత కలిగిన మేలు రకం విత్తనాలను రైతులు వినియోగించాలి-ఎమ్మెల్యే మురళీ నాయక్



కేసముద్రం,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):రైతులు మేలు రకం నాణ్యత కలిగిన విత్తనాలను వాడడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. ఆదివారం కల్వల గ్రామంలో నిర్వహించిన అంకూర్ సీడ్స్ వారి క్షేత్ర ప్రదర్శనకు హాజరై అంకూర్ వారి పద్మ రకం వరి ధాన్యాన్ని సాగుచేసిన రైతు పెద్దారపు శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. వరి, మొక్కజొన్న పంటలకు నాణ్యమైన విత్తనాలను రైతులకు అందేలా చేస్తున్న అంకుర్ కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్ లకు అభినందనలు తెలిపారు. అంకూర్ పద్మ రకం చాలా మంచి విత్తనమని,అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని, పీలికలు ఎక్కువగా వచ్చి రైతుకు అధిక దిగబడి వస్తుందని కంపెనీ ప్రతినిధి గండి శ్రీనివాస్ తెలిపారు. రైతులకు మంచి దిగుబడి రావాలంటే పద్మనే పెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి వెంకన్న, కంపెనీ సీనియర్ సేల్స్ మేనేజర్ నాగేంద్రబాబు, కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, కంపెనీ ప్రతినిధి గండి శ్రీనివాస్, రైతులు గంట రామ్మోహన్ రెడ్డి,బాలకృష్ణారెడ్డి, కొంతం శ్రీనివాస్,పెద్దగాని రవి, బొడ్డు బిక్షం,మేక వెంకట్ రెడ్డి, కొమ్మాల దేవేందర్ రెడ్డి, జల్లే లచ్చయ్య, దయ్యాల యాకన్న, కందిపాటి శ్యామ్,వేముల మల్లేశం రైతులు పాల్గొన్నారు.

### జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక



కేసముద్రం,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 19 నుండి 22 వరకు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని రాజ్యనందన్ గామ్ లో జరిగే జాతీయస్థాయి ఎస్ జీ ఎఫ్ ఐ అండర్ 17 బాస్కెట్ బాల్ పోటీలకు కేసముద్రం స్టేషన్ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి పందుల గణేష్ ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ ఘనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన గణేష్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,ఉపాధ్యాయ బృందం విజయ్ చందర్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, గంగుల శ్రీనివాస్, యాదగిరి, భద్ర సింగ్, శ్రీనివాస్, ముదిగిరి సదయ్య, సురేష్, సత్యనారాయణ, కృష్ణవేణి, శ్రీవిద్య, జ్యోతి, లక్ష్మి, కుమారస్వామి, నాగయ్య, నిజాం మియా, మధు, మదన్ మోహన్ అభినందించారు.